ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 26 | ఏప్రిల్ | 2024
పేజీలు 7

## పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా

**మేడే స్ఫూర్తి సదస్సులో కూనంనేని**




2 లో

# అట్టహాసంగా రఘురాంరెడ్డి నామినేషన్

**-భారీ ర్యాలీ**
**-పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల, రేణుకాచౌదరి, సిపిఐ నేత కూనంనేని, పలువురు ఎంఎల్ఎలు**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆలస్యంగా వచ్చినా అదరగొట్టాడన్నట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన నాటి నుంచి ఎవరు నిర్వహించని రీతిలో అట్టహాసంగా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ జన సందోహంతో గురువారం ఆయన నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ ఇంచార్జి దీపా దాస్ మున్షిని కలిసి ప్రత్యేక పూజల అనంతరం ఖమ్మంకు బయలుదేరిన రఘురాంరెడ్డి మంత్రి

మిగతా 2లో..

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురి మృతి

**గోవిందాపురంలో విషాద ఛాయలు**





**ప్రజాపక్షం/ బోనకల్ :** భగవంతుని వద్దకు వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించుకుందామని బయలుదేరిన ఆ కుటుంబానికి కొద్ది గంటల్లోనే ప్రమాదం ఎదురై ఆరుగురిని బలిగొన్నది. విజయవాడలోని గుణదల దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహిద్దామని బయలుదేరిన కుటుంబానికి ఆగి ఉన్న లారీ రూపంలో మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెళితే... బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన నలమల చందర్‌రావు కుటుంబం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లి అక్కడే జీవిస్తున్నారు. కుటుంబంలో ఓ చిన్నారికి పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు గురువారం హైదరాబాద్ నుంచి ఒక ప్రత్యేక వాహనంలో విజయవాడలోని గుణదలకు బయలుదేరారు. కోదాడ దాటి కొద్ది దూరం ప్రయాణించగానే ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న వాహనం ఢీకొంది. మొత్తం 10 మంది కారులో ఉండగా ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిలో నలమల చందర్‌రావు (47), నలమల మాణిక్యం (43),నలమల కృష్ణంరాజు (27), నలమల స్వర్ణకుమారి (23),జిల్లా శ్రీకాంత్ (25),జిల్లా లాస్య (4) ఉన్నారు. జిల్లా నాగమణి, జిల్లా లావణ్య, నలమల కార్తిక్, నలమల కౌషిక్ లకు తీవ్ర గాయాలయ్యాయి. నమల చందర్‌రావు కుటుంబం మహబూబ్ నగర్ నుంచి 1975 ప్రాంతంలో గోవిందాపురంకు వలస వచ్చింది. ఇటీవల వరకు వారి కుటుంబం వ్యవసాయ పనులతో ఇక్కడే జీవనోపాది పొందింది. కానీ వ్యవసాయ పనులు సరిగ్గా లేకపోవడంతో బతుకు దెరువు కోసం వీరంతా హైదరాబాద్‌కు వలస వెళ్లారు. గోవిందాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ముగిసిన నామినేషన్ల ఘట్టం



**-పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసిన స్వతంత్రులు**
**-చర్చనీయాంశమైన పోట్ల నామినేషన్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటు ఎన్నికల ప్రక్రియలో భాగంగా తొలి అంకం ప్రశాంతంగా ముగిసింది. ఖమ్మం పార్లమెంటు స్థానానికి ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం నామినేషన్లకు చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకాచౌదరి, సిపిఐ నేత కూనంనేని సాంబశివరావు, పలువురు ఎంఎల్ఎలు వెంట రాగా రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ నుంచి నామ నాగేశ్వరరావు, బిజెపి నుంచి తాండ్ర వినోదరావు నామినేషన్లు దాఖలు చేసిన విషయం విధితమే. గురువారం స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. ముత్యం అర్జునరాజు, మల్లెంపాటి సూర్యనారాయణ, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా శ్రీనివాస్, యువతరం పార్టీ అభ్యర్థిగా వేణుగోపాల్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా వడ్డియా వినోద, ఖలీల్ పాషా, మహ్మద్ రసూల్, మారం వెంకటరెడ్డి, చిలకబత్తిని స్టాలిన్, రవిచంద్ర చౌహాన్, గోండువానా దండకారణ్య

మిగతా 2లో..

# అట్టహాసంగా రఘురాంరెడ్డి నామినేషన్



(మొదటిపేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఖమ్మం నయాబజార్ కళాశాల వద్ద భారీ స్వాగతం లభించింది. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజక వర్గాల నుంచి కదిలి వచ్చిన కాంగ్రెస్ వామపక్ష కార్యకర్తలు నయాబ జార్ కళాశాల నుండి నూతన కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీ అగ్ర భాగాన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, కొత్త గూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, ఖమ్మంజిల్లాకు చెందిన శాసన సభ్యులు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్, మువ్వా విజయ్‌బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్ ఎదుట రఘురాంరెడ్డి రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు.

**సేవ చేసే అవకాశం కల్పించండి**

**బిఆర్ఎస్ అన్నింటా విఫలం : రామ సహాయం**

బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటా విఫలమైందని కాళేశ్వరం మొదలు పరీక్షల నిర్వహణ వరకు ఎక్కడ బిఆర్ఎస్ ప్రభుత్వం సఫలీకృతం కాలేదని ఖమ్మంపార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి తెలిపారు. నామినేషన్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు పోటీ చేసే అవకాశం కల్పించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఓటర్లు తనకు ఓటేసి సేవ చేసే భాగ్యం కలిగించాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడమే అందరి లక్ష్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఐదేండ్ల పాటు మౌనంగా ఉండి ఇప్పుడు బాపు పేరుతో కేసిఆర్ తిరుగుతున్నారని ఆయనను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రామాలయాలు నిర్మించిన బిజెపికి ఓటేయాలనుకుంటే నేను రామాలయం నిర్మించానని రఘురాంరెడ్డి తెలిపారు.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థిగా శ్రీను, స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు, రవి, గంగిరెడ్డి కోటిరెడ్డి, తాండ్ర ఉపేందర్ లు నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ నాయకుడు పోట్ల నాగేశ్వరరావు గురువారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి చివరి వరకు ప్రయత్నించిన పోట్లకు టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రఘురాం రెడ్డికి కేటాయించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పోట్ల స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం గమనార్హం. నామినేషన్ల పరిశీలన శుక్రవారం జరగనుంది. శని, సోమవారాల్లో నామినేషన్ల ఉప సంహారణకు అవకాశం ఉంది.

# పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** పేదల పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్రజెండా అని, ఎర్రజెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసఫ్ సింగరేని కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా పునరుద్ఘాటించారు. మేడే వారోత్సవాల ప్రారంభం సందర్భంగా సిపిఐ, ఏఐటియుసి జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు వట్టికొండ వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జున్‌రావు, ఎస్‌వి.రమణమూర్తి అధ్యక్షతన జరిగిన మేడే స్ఫూర్తి సదస్సులో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పని విధానం కోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే 8గంటల పని విధానంతో పాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఉద్యమాకలు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, తాగ్యాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తుందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న, 8గంటల పనిదినాన్ని, యూనియన్‌లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక ఉద్యోగ, ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ గోసపెడుతుందని, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా , టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వం రంగ సంస్థలను కూడా ఆదాని,అంబాని లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్లెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసరులకు ఆర్థిక నేరగాళ్ళుగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తుందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.వీరస్వామి, నరాటి ప్రసాద్, జె.గట్టయ్య, రాములు, రాము, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోనె మని, సుధాకర్, శేషగిరిరావు, కిష్టాఫర్, ఎర్రగాని కృష్ణ, లక్ష్మీ నారాయణ, భరణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో తీరని నీళ్ల కష్టాలు



**అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు**

**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలం మాణిక్యారం గ్రామం గుడి తండాలో మిషన్ భగీరధ నీళ్ళు గత 20 రోజుల నుంచి ఇళ్ళల్లో రావడం లేదు. నీళ్ళు రాకపోవడంతో గ్రామాల్లో ప్రజలు చాలా రకంగా ఇబ్బంది పడుతున్నారు. గ్రామస్థులు అందరూ ఆందోళనకు దిగారు. అందువలన వెంటనే అక్కడ చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేరు కొని మాణిక్యారం గ్రామం స్పెషల్ ఆఫీస్, ఏఈ నరేందర్‌ని ఫోన్ ద్వారా అక్కడ సమాచారాన్ని ఇచ్చారు. అనంతరం అధికారులను నిలదీశారరు. ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలని అధికారు లను కోరారు. అనంతరం అధికారులు ఈ సమ స్యను 24 గంటల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారం మాజీ సర్పంచ్ భూక్యా రంగారావు, దరావత్ వికాస్, భూక్యా పాప, భూక్యా సురేష్, అజ్మీరా సంజీవ్‌వర్మ, భూక్యా శ్రీనివాస్, అజ్మీరా శ్రీనివాస్, భూక్యా వచ్చాయా, భూక్యా పిచ్చాయ, భూక్యా శోభన్, భూక్యా జిందా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట మస్తు మజా..!

- **2009లో లోక్‌సభ స్థానం తిరిగి పునరుద్ధరణ**
- **తొలి ఎంపిగా బలరామ్ నాయక్**
- **2014,2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ కైవసం**
- **ఇప్పుడు కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ**
- **గెలుపుపై ఎవరి ధీమా వారిదే..**

**ప్రజాపక్షం/భద్రాచలం :** భారత్ 18వ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఈ సారి మానుకోట పార్లమెంట్ కు జరిగే ఎన్నికలు మస్తు మజాగా ఉండనున్నాయి. మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిజేపి, బిఆర్ఎస్‌లు పోటీ పడుతుండగా, ప్రధాన పోటీ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యే ఉండనుంది. కాగా విజయంపై ఎవరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో డోర్నకల్, మహబూ బాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. మహబూబాబాద్, వరంగల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో యోజకవర్గం విస్తరించి ఉంది. ఒక్క నర్సంపేట తప్పించి మిగతా ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు గిరిజన రిజర్వ్‌డ్. గిరిజనులు, ఆదివాసీలు, ఇతర దళిత జనాభా ఈ లోక్‌సభ నియోజకవర్గంలో ఉన్నారు. వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు ఉన్నప్పటికీ ఇక్కడి వారిలో రాజకీయ చైతన్యం ఎక్కవే. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టడంతో ఈ పార్లమెంట్ సీటును కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఓటను తమ వైపు మలుచుకుని ఈ సీటును మరోసారి గెలుచుకోవాలని బిఆర్ఎస్ యోచిస్తోంది.

**2009లో మళ్లీ లోక్‌సభ స్థానంగా...**

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మరోసారి ఏర్పడింది. గిరిజనులు, ఆదీవాసులు, దళిత జనాభా అధికంగా ఉండే ఈ నియోజకవర్గం విస్తారమైన అటవీ, విలువైన ఖనిజ సంపదలకు నిలయం. 1957 సం.లో ఈ పార్లమెంట్ నియోజకవర్గం తొలిసారి ఏర్పడింది. తొలినాళ్లలో కాంగ్రెస్ పార్టీదే హవా, 2014 సం.లోరాష్ట్ర విభజన తర్వాత బిఆర్ఎస్ కంచుకోటగా మార్చుకుంది. 1957,62,65 లలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్‌లో విజయం సాధించింది. 1967 సం.




మొదలు 2008 వ సం. వరకు ఈ నియోజకవర్గం రద్దుకాగా, నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009వ సం.లో తిరిగి పునరుద్ధరించబడింది.

**తొలి ఎంపిగా బలరామ్ నాయక్...**

2009లో మరో సారి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడగా, తొలి ఎంపిగా పోరిక బలరామ్ నాయక్ కాంగ్రెస్ తరుపున ఎంపికయ్యారు. అప్పట్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ (యుపిఎ 2) అధికారంలో ఉండటంతో కేంద్ర సహాయ మంత్రిగా ఆయన పనిచేశారు. 2024 ఎన్నికల్లో సైతం ఈ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ బలరామ్ నాయక్‌కే ఇచ్చింది. ఏకంగా 47 మంది పోటీ పడినప్పటికీ మంచి పరిచయాలు, ప్రజలతో మమేకమై ముందుకు పోయే వ్యక్తి కావడంతో సీటు దక్కింది. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్ ఉండటంతో 2014 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఎంపిగా ప్రొఫెసర్ అజ్మీరా సీతారామ్ నాయక్ ఎన్నికయ్యారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో బిఆర్ఎస్ పార్టీ సీతారామ్ నాయక్‌ను పక్కనబెట్టి మాలోత్ కవితకు సీటు ఇచ్చింది. 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి మలోత్ కవిత ఎంపిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మాలోత్ కవితకు 4,62,109 ఓట్లు పోలవగా, బలరాం నాయక్‌కు 3,15,466 ఓట్లు వచ్చాయి. మొత్తంగా బిఆర్ఎస్ అభ్యర్ధి 1,46,663 ఓట్లు ఆదిఖ్యతతో విజయం సాధంచారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ 47.7 శాతం పోలింగ్ నమోదైంది.

**గెలుపుపై ఎవరి ధీమా వారిదే...**


ఈ ఎన్నికల్లో గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్, బిజేపి అభ్యర్థి ప్రొ.అజ్మీరా సీతారామ్ నాయక్, బిఆర్ఎస్ నుండి మాలోత్ కవిత నామినేషన్ దాఖలు చేసి ప్రచారం కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం కావడంతో లోక్‌సభ విజయం ఖాయమని బలరామ్ నాయక్ భావిస్తున్నారు. నరేంద్రమోడి నాయకత్వంలో బిజేపి విజయం సాధిస్తుందని సీతారామ్ నాయక్, కాంగ్రెస్, బిజేపి వైఫల్యాలను ఎండగట్టి మరో సారి మానుకోటను కైవసం చేసుకుంటామని బిఆర్ఎస్ పార్టీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యే పోటీ ఉండనుంది. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటర్లు పట్టం కట్టనున్నారో వేచి చూద్దాం.

# జెఈఈ మెయిన్స్‌లో శ్రీ చైతన్య అగ్రగామి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జెఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో ఖమ్మం శ్రీ చైతన్య కళాశాల అగ్రగామిగా నిలిచింది. గురువారం వెలువడిన ఫలితాలలో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 364 (99.98 పర్సంటెల్) ర్యాంకుతో పాటు 967, 969 ర్యాంకులతో పాటు 1000 లోపు మూడు ర్యాంకులు, 1161, 1688, 1955 వంటి ర్యాంకు ఓపెన్ కేటగిరి ర్యాంకులతో పాటు వివిధ కేటగిరిలలో ఆలిండియా 13వ ర్యాంకుతో పాటు 29, 50, 54, 108, 109, 134, 204, 208, 223, 257, 296, 304, 338, 343, 345, 353, 364, 398, 405, 444, 461, 470, 502, 572, 575, 585, 616, 627, 696, 732, 815, 841, 894, 967, 969, 970, 1031, 1034 మొదలగు 1000 లోపు వివిధ కేటగిరిలలో ఆలిండియా ర్యాంకులను సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఆలిండియా స్థాయిలో 99 పర్సంటెల్ పైన 19 మంది విద్యార్థులు, 100లోపు నలుగురు విద్యార్థులు, 500 లోపు 24 ర్యాంకులు, 1000 లోపు 37 ర్యాంకులు, 2వేల లోపు 74 ర్యాంకులు, 5వేల లోపు 100 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు జెఈఈ అడ్వాన్స్‌కు 450 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డెరెక్టర్లు శ్రీవిద్య, బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్ మథుర్, డీన్ వర్మ, ఏజిఎంలు సిహెచ్ బ్రహ్మం, ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# జెఈఈ మెయిన్స్‌లో హార్వెస్ట్‌కు అగ్రశ్రేణి ఫలితాలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎన్‌టిఏ నిర్వహించిన జెఈఈ మెయిన్స్ రెండవ దఫా పరీక్షా ఫలితాల్లో హార్వెస్ట్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించడం జరిగిందని హార్వెస్ట్ కళాశాల యాజమాన్యం గురువారం తెలిపారు. వి. జస్వంత్ జాతీయ స్థాయి 19వ ర్యాంకు (కేటగిరి) సాధించడం జరిగిందన్నారు. 160 మంది మెయిన్స్‌కు హాజరు కాగా 95 మంది అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. జనరల్ విభాగంలో ఎ. జెష్నుష్ కృష్ణ ప్రసాద్ 2251, జి. రాజ్‌వర్ధన్ 2666, ఎన్. అనీష్ 3561, టి. అభినవ్ 6150, కె. ప్రణయ్ సంజన్ 7668, ఆర్. సాయి సృజయ్ 12857, ఈ. కౌషిక్ 13390 ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరిలలో వి. విష్ణుతేజ 989, ఎ. కార్తిక్ 1180, కె. మనోహర్ చౌహాన్ 1348, బి. ప్రశాంత్ 1486, బి. ఈశ్వర్ కీర్తన్ 1515, ఎన్. తపస్వీ 1702, ఆర్. అమూల్య 1745, బి. హైందవి రాథోడ్ 1781, బి. శరణ్ మేఘ2637, ఎం. ధీరజ్ కుమార్ 2745, ఐ. ప్రదీప్ రాం 2781, వి. శ్రీకాంత్ 3445, వి. వేణు 3597, బి. పావన లక్ష్మి 3921 ర్యాంకు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారన్నారు. కేటగిరీల వారీగా 4వేల లోపు 18 మంది ర్యాంకులు సాధించారన్నారు. ఎస్టి కేటగిరిలో 4వేల లోపు ఏడుగురు, ఎస్సి కేటగిరిలో 4వేల లోపు ఐదుగురు, ఓబిసి కేటగిరిలో 20వేల లోపు ఆరుగురు, పిడబ్ల్యుడి లో 500లోపు ఇద్దరు, ఈడబ్ల్యుఎస్ 10వేల లోపు 10 మంది ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. 48 మంది విద్యార్థులు 90 పర్సంటైల్‌కు పైగా సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను హార్వెస్ట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి లు అభినందించారు.

# మెయిన్స్‌లో రెజొనెన్స్‌కు ఆలిండియా ఏడవ ర్యాంకు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దేశ వ్యాప్తంగా నిర్వహించిన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తమ అధిక్యాన్ని చాటుకున్నారని కళాశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్ రావు లు తెలిపారు. పరీక్ష విధానం మారినప్పటికీ రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరిలలో జే. శ్రీకాంత్ ఏడు, ఎస్‌కె ఆసిఫ్ 442, భరత్ 540, వంశీ 719, ఎ. జీవన్‌కుమార్ 1116, కె. త్రిషాంక్ 1162, బి. కిరణ్ కుమార్‌రెడ్డి 1880, డి. రిషిక్ 2608, బి. జగదీష్ 2830, ఐ. రాజ్‌కుమార్ 2901, ఎం. రాకేష్ సుశాంత్ 3004, బి. అరుణ్‌కుమార్ 3061, బి. వీర వర్ధన్ 6555. బి. వినాయక్ 6805, కె. హర్షవర్ధన్ 7555, వి. విఘ్నేష్ 7618, ఎ. దినేష్ 9905, పి. అంకుష్ వర్మ 10769, కె. యశ్వంత్ 12347, డి. శ్రవిష్ట 13710 వంటి ఆలిండియా ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. 100 మందికి పైగా విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. ఐఐటి, నిట్, ఎంసెట్ వంటి జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రణాళికతో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

# జెఈఈ మెయిన్స్‌లో న్యూవిజన్ ప్రభంజనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జెఈఈ మెయిన్స్ ఫలితాలలో న్యూవిజన్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. గురువారం వెలువడిన ఫలితాలలో ఓపెన్ కేటగిరిలో వర్షిత్ కొప్పుల 395, మహస్వి గనిపిశెట్టి 732, శ్రీరాం గాదె 1039, రుషేందర్‌రెడ్డి 1128, ప్రభంజన్ జాదవ్ 2182, డి. మురళికృష్ణ 2717 ర్యాంకులు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. 99కు పైగా పర్సంటైల్ 22 మంది విద్యార్థులు సాధించారని, గణితం, ఫిజిక్స్ సబ్జెక్టులలో 100కు 100 పర్సంటైల్ న్యూవిజన్ విద్యార్థులు సాధించారని తెలిపారు. వివిధ కేటగిరిలలో 1000 లోపు 17 ర్యాంకులు, 5వేల లోపు 54 ర్యాంకులు సాధించారని తెలిపారు. హైదరాబాద్ మినహా ఏ ఇతర జిల్లాల విద్యార్థులు సాధించని విధంగా తమ కళాశాల విద్యార్థులు జెఈఈ మెయిన్స్, ఐఐటి, నిట్ వంటి పరీక్షలలో తమ కళాశాల విద్యార్థులు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, డైరెక్టర్ సిహెచ్ గోపిచంద్, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ లు అభినందించారు.

## విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం నుంచి గురుకుల పాఠశాలలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు దేహ దారుఢ్య పరీక్షలు వారం రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు వైద్యులు నవ్య కాంత్ తెలిపారు. బరువు, ఎత్తు, కంటి చూపు, బ్లడ్ గ్రూపు, వ్యాధి నిరోధక టీకాలు కుటుంబ సభ్యుల వివరాలు లాంటి పరీక్షలను నిర్వహించి ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఇంకను మండలంలో గురుకులంలో ప్రవేశాలు పొందిన విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో కృష్ణవేణి విజయకేతనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జెఈఈ మెయిన్స్ ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. గురువారం వెలువడిన ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఎం. జశ్వంత్ 66, సోనియా 73, కె. స్నేహ 199, కె. మాధవరావు 466, బి. సాయికిరణ్ 947, ఎం. నితిన్ 1083, బి. రాంచరణ్ తేజ్ 1357, బి. నితిన్ 1922, జి. సంతోష్ 2136, ఎన్. నవదీప్ 2196, వి. సంతోష్ 2355, ఎం. మోహిత్ 3119, ఎం. ఉజ్వల మానస 3899, డి. హరిత 3982, టి. త్రివేణి 4243, టి. గోపిచంద్ 4441, పి. రోహిత్ కుమార్ 4479, డి. ప్రేమ్‌కుమార్ 4524, డి. జయశ్రీ 5051, టి. సంతోష్ 5764, టి. సుష్మా 5818, జే. విందు 5835, డి. అరవింద్ 5841 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకాడమిక్ ఇంచార్జి ఏలూరి వంశీ కృష్ణ, ఏవో నిరంజన్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

## రఘురాంరెడ్డి నామినేషన్‌కు తరలిన సిపిఐ శ్రేణులు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సి.పి.ఐ) బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి నామినేషన్‌కు ఏదులాపురం పరిధిలోని సిపిఐ శాఖల నుంచి శ్రేణులు గురువారం తరలివెళ్లారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆధ్వర్యంలో వరంగల్‌క్రాస్‌రోడ్డులోని బైపా స్ చౌరస్తా నుంచి ఎర్రజెండాల రెపరెపల నడుమ ద్విచక్రవాహనాలతో ఖమ్మం నగరంలోని నామినేషన్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మండల కార్యవర్గ సభ్యులు వెన్నం భాస్కర్, కొనకటి కృష్ణారెడ్డి, పొన్నెకంటి రామకృష్ణ, వెంపటి రాము, మేళ్లచెర్వు గురవయ్య, రవి, దొంతగాని వెంకన్న, టేకుమట్ల శ్రీను, యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మేళ్ళచెర్వు సురేష్, వల్లేబోయిన వీనోద్, రెబ్బగొండ్ల గోపి, మామిడాల కిరణ్, మేళ్లచెర్వు రాజేష్ , పొన్నెకంటి అఖిల్ , సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఎల్‌ఓలకు ఓటర్ స్లిప్పులు అందజేత



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాలేరునియోజకవర్గం లోని ఓటర్లకు సంబంధించిన స్లిప్పులను బీఎల్‌ఓలకు ఎన్నికల అధికారులు గురువారం అందజేశారు. వీటిని ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయాలకు అందించారు. ఈనెల 30వ తేదీ వరకు స్లిప్పును ఓటర్లకు పంచనున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.రాంప్రసాద్, ఎన్నికల డిటి రవీందర్, ఎంపీఓ రాజారావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/పినపాకః** దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి రోగులను గుర్తించి, వైద్య సేవలందించాలని డాక్టర్ దుర్గ భవాని సూచించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని తెలిపారు. మలేరియా, డెంగీ వ్యాధులకు అందించే చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల వలన మలేరియా వ్యాప్తి చెందుతుందని దీంతో పాటు పలు రకాల వ్యాధులు వస్తాయన్నారు. ఇప్పటికే గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఓటర్ స్లిప్పులు, అవగాహనలు



ప్రజాపక్షం/కల్లూరు: సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాలలో ఇంటింటికి ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పులతో పాటు ఓటరుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో 2,43,460 ఓటర్లకు గాను 294 మంది బిఎల్వోలు వారం రోజులు పాటు ప్రతి ఓటరుకు ఇంటింటికి వెళ్లి ఓటు చాలా విలువైనదని ఓటుతోనే భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని తెలియజేస్తూ ఓటర్ స్లిప్పు లను అందజేస్తున్నట్లు ఆర్డీవో ఎల్ రాజేంద్ర తెలిపారు. 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తీసుకొని వచ్చి ఓటును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని తహశీల్దారోలో ఎంపీడీవోలతో కలిసి ఓటర్ స్లిప్పులను అవగాహన కార్యక్రమాలను ఆర్డీఓ వివరించారు. కల్లూరు మండల పరిధిలోని గురువారం పలు గ్రామాలలో ఓటర్ స్లిప్పులు అవగాహన కార్యక్రమాలను ప్రారంభిస్తూ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలలో కల్లూరులో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ ఐ లు అన్వర్, స్టాలిన్ లు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



ప్రజాపక్షం/చంద్రుగొండ: ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ సంధ్యారాణి అన్నారు. గురువారం మండల రెవిన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సెక్టోరియల్ అధికారులు, బూత్ లెవల్ అధికారులు సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. బూత్ లెవల్ అధికారుల వద్ద ఆ బూత్‌కు సంబంధించిన సమాచారం పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉండేలా తక్షణం స్పందించి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రతి ఓటర్‌కు పోలింగ్ స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న, ఎంపిడివో అశోక్, ఆర్ఐ అక్బర్, ఏపిఎం సంతోష్, ఏవో వినయ్, ఏఈ శ్రీనివాసరావు, హరిక్రిష్ణ, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న తాటి



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో కోటమ్మతల్లిని మాజీ ఎంఎల్‌ఏ తాటి వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సన్నిధిలో బజ్జూరి నాగేశ్వరరావు మనవడు సుర్యాన్స్ అన్నప్రాసన్న వేడుకలో ఆయన పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బజ్జూరి కృష్ణ, గాదెగోని వెంకటేష్ గౌడ్, వాడే శేషగిరి, పామర్తి కృష్ణ, పామర్తి కిరణ్, పాలగాని శోభనద్రి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మకు నివాళి



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుష్పాల చంద్రరావు అమ్మ పుష్పాల ఇందిరమ్మ గురువారం మృతి చెందారు. కాగ ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు మృతురాలు ఇందిరమ్మ పార్థివదేహానికి సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బిక్కుమాళ్ళ సుధాకర్, నాగేశ్వరరావు, హన్మంత్, శేషగిరి, రవి తదితరులు ఉన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన ఎస్ఆర్ కళాశాల




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జెఈఈ మెయిన్స్ ఫలితాలల్లో ఖమ్మంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం గురువారం తెలిపారు. తమ కళాశాలకు చెందిన జి. కాలు జాతీయ స్థాయిలో 55వ ర్యాంకు, టి. అమృతవర్షిణి 201 ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్లు ఎ. సంతోష్‌రెడ్డి, ఎ. మధుకర్‌రెడ్డి, సిఈవో ఎం. సురేందర్ రెడ్డి, సిజెడ్ ఐ. సదన్‌రావు, ఖమ్మం జోనల్ ఇంచార్జి విజయభాస్కర్ రెడ్డి, డిన్ శీలం శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ డిన్ కె. మధుబాబు, ప్రిన్సిపాల్ అశోక్, శ్రీనివాస్, సుధాకర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

## నిరుద్యోగాన్ని ఆసరా చేసుకొని లక్షలు తరలిస్తున్న..
## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**-సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి..**
**-సింగరేణి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి**
**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త కర్నే బాబురావు**



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు ప్రాంత నిరుద్యోగాన్ని ఆసరా చేసుకుని లక్షలు తరలిస్తున్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, మణుగూరు ఏరియా సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని, పరుగు పందెంలో అర్హులకు సింగరేణి భూ నిర్వాసితులకు స్థానికులకు న్యాయం చేయాలని కోరుతూ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ కి అనుబంధంగా ఉన్న ప్రవేట్ టెండర్ మురళి మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీకి వచ్చినదనీ,సెక్యూరిటీలో ఖాళీలు ఉన్నాయి అవి భర్తీ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చి సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత మరియు స్థానిక నిరుద్యోగులకు రకరకాల పరుగు పందాలు పెట్టి వారికి ఉపాధి ఆశ చూపి వారిని మోసం చేసి ఒక్కో పోస్టు లక్ష నుండి లక్షా యాభై వేల వరకు ఇతరులకు, స్థానికేతరులకు బ్యాక్ డోర్ లో అమ్ముకుంటూ అవినీతికి పాల్పడుతున్న పరిస్థితని, ఈ విషయం మణుగూరులో విస్తృత ప్రచారం నడుస్తున్నది, ఒకరకంగా మణుగూరులో ఒక అవినీతి మాఫియానే నడుస్తున్నదని చెప్పక తప్పదన్నారు. ఈ విషయమై మణుగూరు ఏరియా సింగరేణి ప్రధాన అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశానని, స్వయంగా కలిసి కూడా చెప్పానన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించినప్పటికీ రాజకీయ నేపథ్యమున్న కాంట్రాక్టర్ అధికారుల మాట వినటం లేదని అనధికారికంగా తెలిసిందనీ, మణుగూరు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఏమి చేయలేనని తలదూర్చనని చెబుతున్నారన్నారు. మణుగూరు ఏరియాలో బొగ్గు గనుల ఏర్పాటును ప్రజాభిప్రాయ సేకరణలు దగ్గర నుండి గ్రామాలు ఖాళీ చేసేటప్పుడు కానీ ఏనాడు స్థానిక ప్రజలు వ్యతిరేకించలేదనీ, ప్రతి ప్రజాభిప్రాయ సేకరణలో కూడా సింగరేణి యాజమాన్యం తమకు సామాజిక బాధ్యత ఉన్నదని ప్రైవేటు ఉద్యోగాలు నిర్వాసితులకు స్థానికులకే కేటాయిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఇటీవల ఆచరణలో ప్రైవేటు ఉద్యోగ నియామకాలు సింగరేణి కి సంబంధం లేదని తప్పించుకుంటున్న పరిస్థితి. దీంతో ఒక సెక్యూరిటీనే కాదు అనేక మంది సివిల్ కాంట్రాక్టర్లు కూడా అవినీతికి పాల్పడుతున్న పరిస్థితి. కొత్తవారిని పెట్టుకునే కొత్త టెండర్ వస్తే కాంట్రాక్టర్లకు ఇక కాసుల పండగే ఇది బహిరంగ రహస్యం అని, ఇక ఓబి కంపెనీలలో అయితే 80 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్న పరిస్థితి అని, ఉపాధి దొరకక స్థానిక నిరుద్యోగులు చెప్పులరిగేలా తిరుగుతున్న దీనస్థితి అని అన్నారు. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని ఉందన్న సామెతగా మణుగూరులో అనేక పరిశ్రమలు ఉన్నా కూడా స్థానికులకు ఉపాధి దొరకని దీనస్థితి నెలకొందన్నారు. అలాగే కొంతమంది అధికారుల తీరు వలన సింగరేణి సామాజిక బాధ్యత ఎక్కడా కనిపించని పరిస్థితి సింగరేణి బొగ్గు గనుల ఏర్పాటు కోసం సర్వం కోల్పోయిన నిర్వాసితులకు కానీ ఓసి గనుల నుండి వచ్చే దుమ్ము, ధూళి పీల్చి అనారోగ్యానికి గురవుతున్న సమీప గ్రామాల ప్రజలకు కానీ సింగరేణి యాజమాన్యం ఏనాడు తమకు ఎలాంటి మేలు చేయటం లేదని ప్రజలు భావిస్తున్న పరిస్థితనీ, ఇటీవల మణుగూరు ఓసి విస్తరణకై పీసా గ్రామసభలో నిర్వాసితులు, స్థానిక ప్రజలు సామాజిక కార్యకర్తలు సింగరేణి పై తమకున్న ఆగ్రహాన్ని వెళ్లగక్కిన సంగతి కూడా తమరికి తెలియంది కాదన్నారు. అలాగే సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి, లేకపోతే భవిష్యత్తులో కాంట్రాక్టర్లు కంపెనీ అధికారులను, స్థానిక రాజకీయ నాయకులను ప్రజా ప్రతినిధులను చివరికి కార్మిక సంఘాల నాయకులను కూడా లెక్కచేయరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాట వినని కాంట్రాక్టర్లను అవసరమైతే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని, అందుకు సింగరేణి కొత్త బైలాస్ కూడా తయారు చేయాలని, ఈలోగా సింగరేణి భూ నిర్వాసితులకు కూడా కాసింత ఉపాధి కల్పించాలని, మీ పేరు చెప్పుకుంటారు, పది కాలాలపాటు ఎమ్మెల్యేగా మీరు సింగరేణి చల్లగా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అన్నం పెట్టిన వారిని ఎవరు ఎప్పుడు మర్చిపోరని, పైగా మణుగూరు ప్రజలకు కృతజ్ఞతా భావం ఎక్కువగా ఉంటుందని, దయచేసి సింగరేణి లో అన్ని ప్రైవేట్ పనులు నిర్వాసితులకు, స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా 80% స్థానికులకు ఉపాధి కల్పించాలని డైరెక్టర్ సర్క్యులర్ మణుగూరు లో కూడా నిష్పక్షపాతంగా అమలు అయ్యేలా చూడాలని త్వరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని కర్నే బాబురావు తెలిపారు.

## ఎండిపోయిన చెరువులు.. అడుగంటిన ఆశలు..!



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు సర్కిల్ పరిధిలో పది మండలాలలో చెరువులు, కుంటలు నీరు పూర్తిగా అడుగంటి పోయాయి. కల్లూరు నీటి జన వనరుల శాఖ పరిధిలో పది మండలాల పరిధిలో కల్లూరు ,తల్లాడ, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, ముదిగొండ ,చింతకాని, బోనకల్, ఎర్రుపాలెం, మధిర చెరువులు కుంటలు 514 కాగా వాటి పరిధిలో 319 చెరువులు కుంటలు పూర్తిగా ఎండిపోయినట్లు అధికారులు నిర్ధారించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువులు, కుంటలు నీరు లేక పోవడం భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో 10 మండలాలలో రైతులు సుమారుగా రెండు లక్షల మంది ఈ సంవత్సరం పంటలు వేయలేకపోయారు. అదే పరిస్థితులలో పశువులకు కూడా తాగేందుకు నీరు లేకపోవడం వలన కొందరు రైతులు పశువులను వదలకుండా ఇంటి వద్దనే ఉంచుతున్నారు. మరి కొందరు కాపుదల కాస్తున్నారు. పాడి పశువులు సుమారుగా తెలుపు నలుపు 10 మండలాలలో లక్షకు పైగా పశువులను రైతులు భూగర్భ జలాలు అడుగంటి పోవడం వలన రైతులు మేతకు వదలకుండా ఇంటి వద్దనే ఉంచుతూ మేతమేపుతున్నారు. మరికొందరు కాస్తున్నారు. పశువులు తాగేందుకు నీరు కూడా లేనందున పశువులు పొలాలలో మధ్యాహ్నం కల్లా ఇంటికి వస్తున్నవి అదేవిధంగా మండలాల పరిధిలోని భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల కొన్ని చేతిపంపులు అడుగంటిపోయి వేరే పంపులు పై ఆధారపడుతున్నారు. పంటలపై ఆశలు వదులుకోగా ఒకవైపు తాగేందుకు నీరు కటకట పశువులు ఇబ్బందులు పడుతున్నవి. మరికొన్ని మండలాల్లో చేతిపంపులు కూడా అడుగంటిపోయినట్లు సమాచారం. ప్రతి సంవత్సరం 100 ఎకరాల పైబడి ఆయకట్టు పరిధిలో ఉన్న చెరువులు ఈ కాలంలో కళకళ లాడేవి. ఈ సంవత్సరం చెరువులు, కుంటలు నీరు లేక వెలవెలలా డుతున్నవి. కల్లూరు సర్కిల్ పరిధిలోని 10 మండలాల పరిధిలో వర్షాభావ పరిస్థితుల వలన చెరువులు కుంటలు ఎండి పోయాయని ఎస్ ఈ ఆనందబాబు తెలిపారు. ఇదే విధంగా వర్షాలు పడనిచో రాబోయే రోజుల్లో కరువు దాపురిస్తుందని రైతులు చర్చించుకుంటున్నారు. వర్షాలు పడనిచో రాబోయే రోజుల్లో ఎలా ఉంటాయో దాపరిస్తుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పిల్లలతో జాగ్రత్త..!

**-విచ్చలవిడిగా స్మార్ట్ ఫోన్ల వాడకం**
**-స్మార్ట్ ఫోన్ వాడకంతో ఒళ్లు నొప్పులు, కంటి సమస్యలు**
**-స్మార్ట్ ఫోన్‌కు బానిసలవుతున్న చిన్నారులు**
**-చిన్నారులపై పెద్దలు జాగ్రత్త వహించాలి**



ప్రజాపక్షం/కరకగూడెం: ఆధునికత పెరిగి పోయిన నేపథ్యంలో ప్రతి పని సెల్ ఫోన్ లేకుండా కావడం లేదు. సమాచారాన్ని చేరవేసే సాధనంగా చేరువైన ఫోన్ ప్రస్తుత మనిషి నిత్యావసరాల్లో ముఖ్యంగా మారి పోయింది. ప్రతి ఒక్కరూ అడపా దడపా గంటల తరబడి స్మార్ట్‌ఫోన్ వాడుతున్నారు. స్మార్ట్ ఫోన్ ఉపయోగించే క్రమంలో సరిగా కూర్చున్నామా, సరైన పద్ధతులు పాటిస్తున్నామా అన్న విషయాలు కూడా పట్టించుకోవడం మానేశారు. అయితే టర్కీలోని సిటీ శాస్త్రవేత్తలు స్మార్ట్ ఫోన్ వాడకం పై తస్మాత్ జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరిస్తున్నారు. సరిగ్గా కూర్చోని ఫోన్ వాడకపోవడం వలన దాదాపు లక్ష శాతం మంది వీపుపై భాగంలో నొప్పితో బాధపడుతున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఒక రోజులో ఆరు గంటలకు మించి ఫోన్‌ను వాడే వ్యక్తులకు మెడనొప్పి, 80 శాతం భుజాల నొప్పి వస్తున్నట్లు పేర్కొంటున్నారు. మణి కట్టు, చేతుల నొప్పులకు కూడా ఫోన్ కారణమవుతుందన్నారు. ఇదిలా ఉంటే పిల్లలు సెల్‌ఫోన్ వాడటం మూలానా చదువకు దూరమవుతూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని చెబుతున్నారు. వీలైనంత వరకు పిల్లలకు స్మార్టఫోన్లను దూరంగా ఉంచాలే వారిలో అవగాహన కల్పించాలని వైద్యులు, నిపుణులు సూచిస్తున్నారు.

## పాఠశాల పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

అదనపు కలెక్టర్ విద్యా చందన.



ప్రజాపక్షం/గుండాల : అమ్మా ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనుల విషయంలో సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యం మూలంగానే మండలంలో చాల పాఠశాలలు ఇంక పనులు మొదలుకాలేదని త్వరితగతిన పూర్తిచేయకుంటే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ యం విద్యాచందన అదికారులను హెచ్చరించారు. గురువారం మండలంలో వారు పర్యటించి మోదుగులగూడెం, నర్సాపురం, లింగగూడెం, చీమలగూడెం, కిష్టాపురం పాఠశాలలను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. పాటశాలల రికార్డులను పరిశీలిఇంచి విద్యార్థుల నమోదుశాతం తక్కువగా ఉండడంపై మండల విద్యాదికారిని మందలించి వచ్చే విద్యాసంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాటశాలలో మౌళిక వసతులు సమకూర్చుకోవాలని ఆదేశించారు. అదేవిదంగా కాచనపల్లి,మామకన్ను, ముత్తాపురం గ్రామపంచాయితీ నర్సరీలను సందర్శించగా ముత్తాపురం నర్సరీలో మొక్కలు మొలవక పోవడంపై సంబందిత శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాదిపనులను వేగవంతంచేయాలని,రోజుకు రు.300 కూలీ వచ్చేవిదంగా చర్యలు లు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఎంపిడివొ సత్యనారాయణ, ఎంఈఒ క్రిష్ణయ్య, ఆర్అండ్‌బి ఎఇ మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాన్ని దోచుకున్న మోడీ సర్కార్

**- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసిన ద్రోహి**
**- పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పాలి**
**- ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్**







ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : మోడి సర్కార్ దేశంలోని కార్మిక వర్గాన్ని దోచుకుందని, ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటియూసి భద్రాద్రి జిల్లా సమావేశం పాల్వంచలోని చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలోని ప్రతీ పౌరునికి విద్యా, ఉపాధి,ఆహారం, ఆరోగ్యం ఉచితంగా అందించాలనే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలో పొందుపిరిచి ఉందని. ఈ నేపథ్యంలో దేశంలో ఉన్న ప్రతి పరిశ్రమ ప్రభుత్వరంగ పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు ఏర్పాటు చేయాలని పోరాడిన ఏఐటియూసి కార్మిక సంఘం 1920 సం.లో ఆవిర్భవించిందని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ వస్తోందన్నారు. పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయని, అన్ని రంగాలు ప్రభుత్వ రంగంలోనికి వచ్చాయన్నారు. కోట్ల మంది కార్మికులు ప్రభుత్వ భద్రతతో పదేళ్ల క్రితం వరకు పనులు చేసుకున్నారని, దేశంలో మోడి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం చేసి అమ్మకాలు చేయాలని కుట్ర పన్ని లాభాల్లో ఉన్న పరిశ్రమలను అంబాని, అదానీలకు కారు చౌకగా కట్టబెట్టారని అన్నారు. ప్రైవేటు పరం చేయడం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు లేని దుస్థితికి దేశ ప్రజలు వచ్చారని మండిపడ్డారు. 44 కార్మిక చట్టాలను మార్పులు చేసి ప్రైవేటు కంపెనీలకు అనుకూలంగా చట్టాలను మార్చి కార్మిక లోకం నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించి మోడీని ఇంటికి పంపకుంటే కార్మికలోకం దిక్కులేని అచేతన స్థితికి చేరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు కె సారయ్య, కె.జమలయ్య, జి నగేష్, ఆర్ లక్ష్మీనారాయణ, వంగ వెంకట్, మల్లిఖార్జున్, వీసంశెట్టి పూర్ణ చందర్ రావు, వీరస్వామి, నజీర్, ఎండి యూసుఫ్, అన్నారపు వెంకటేశ్వర్లు, కుమారి హనుమంతరావు, మణి, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఓటరు ఇంటికి వెళ్లి స్లిప్పల పంపిణీ

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రతీ ఓటరు ఇంటికి వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి యం. యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో గురువారం బూత్ లెవల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పోలింగ్ స్లిప్పుల పంపిణీ లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతీ ఓటరు ఇంటికి వెళ్లి స్లిప్పులు అందించే బాధ్యత బీఎల్‌వో లదే అన్నారు. ఏ ఒక్కరూ స్లిప్పులు రాలేదని ఫిర్యాదులు అందినా సహించేది లేదని అన్నారు. విధుల పట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు. జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ గౌరీశంకర్, మండల పంచాయతీ అధికారి శివ, సెక్టోరియల్ అధికారి మన్మధరావు, ఓం ప్రకాష్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఆలస్యం మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్లగూడెం లో మండల పంచాయతీ అధికారి శివ, బోదులబండ లో తహశీల్ధార్ గౌరీశంకర్ లు స్లిప్పులు పంపిణీ ప్రారంభించారు.

## ప్రజల దాహార్తి తీర్చిన జాకారం హెచ్ఎం



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: ప్రస్తుత ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడం కోసం తన వంతు సహాయంగా ప్రకృతి ప్రేమికులు, జాకారం హెచ్ ఎం షేక్ మహమూద్ పాషా కూల్ వాటర్ క్యాన్ ద్వారా గురువారం మర్కోడు, నడిమిగూడెం, జాకారం, లొద్దిగూడెం ప్రాంత ప్రజలకు దాహార్తి తీర్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని పలు సూచనలు చేశారు. చెడు స్నేహాలు, చెడ్ పనులు, చెడు ఆలోచనలకు దూరంగా ఉండి మంచి ఆలోచనలతో ముందు కెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పగటి వేల నీడ పట్టునే ఉండాలని, ఎక్కువగా మంచి నీరును తాగాలని సూచించారు. వేపుల్లు, మాంసాహారం, జంక్ ఫుడ్, శీలతపానీయాలు తదితర ఆహార పదార్ధాలను తీసుకోవడం మానేయాలని, త్వరగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే రుమాలు టోపీ లేదా పల్చని కాటన్ దుస్తులను ధరించి వెళ్లాలని సూచించారు. సెలవులను విజ్ఞాన అభివృద్ధి కోసం, పై తరగతుల పాఠ్యాపుస్తకాలను స్వీకరించి చదివే ప్రయత్నం చేయాలని తెలిపారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ




ప్రజాపక్షం/బూర్గంపాడు: మోరంపల్లి బంజర్ పిహెచ్‌సి నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎం లక్ష్మి సాహితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా మలేరియా అధికారి డాక్టర్ పి స్పందన హాజరై మలేరియా నిర్మూలనలో వైద్య సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలిపారు. అలాగే ఫ్రైడే, డ్రైడే, శానిటేషన్, యాంటిలార్వాల్ వర్షాకాలంలో గ్రూప్ మీటింగ్‌లు, దోమ తెరల వాడకం, పంచాయితీల సహకారంతో విహెచ్ఎస్ఎన్‌సీ సమావేశాలు ఏర్పాటు, వలస కూలీలను గుర్తించడం, జ్వర బాధితులను గుర్తించి రక్తపూతల సేకరణ, నివారణ నిర్మూలన గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్‌విఓ బి జీతు, సిహెచ్‌వో బి సోమ్లా నాయక్, సిహెచ్‌వో నాగమణి, హెచ్ఈవో రవి, హెచ్ఎస్ రమణమూర్తి, హెచ్‌విలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న జెడ్‌పిటిసి శ్రీలత



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల పరిధిలోని పలు శుభ కార్యాల్లో జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. గురువారం నాగినేనిప్రోలురెడ్డి పాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని గోమ్మూరు కాలనీకి చెందిన చెంచలపు కోటేశ్వరి కుమా రై నాగలక్ష్మి ప్రధానం వేడుకను ఆమె హాజరై, కాబోయే నూతన వధువును అక్షింతల వేసి ఆశీర్వదించారు. అదే విధంగా పాల్వంచ పట్టణంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం ప్రాంగణం నందు అమృతం ఫంక్షన్ హాల్ నందు మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన బిజ్జం శ్రీనివాసరెడ్డి నాగమణి దంపతుల కుమార్తె గ్రీష్మారెడ్డి ఓణీల అలంకరణ వేడుకకు హాజరై, చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదే విధంగా మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన లోకిరెడ్డి సంజీవరెడ్డి, ధనలక్ష్మి దంపతుల కుమార్తె ఉమాదేవి ప్రధానం వేడుకకు ఆమె హాజరై కాబోయే నూతన వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం నకిరిపేట గ్రామంలో ధర్మసోత్ దూద శారదా దంపతుల కుమార్తె నవ్య వెడ్స్ గణేష్‌ల రిసెప్షన్ వేడుకకు ఆమె హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో గాదె ప్రభాకర్‌రెడ్డి దంప తులు, యారం వెంకట్‌రెడ్డి దంపతులు, యారం వెంకట్‌రెడ్డి, యక్కంటి నరేష్‌రెడ్డి , మాజీ వార్డ్ సభ్యురాలు కామిరెడ్డి పద్మ, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన బ్రిలియంట్ విద్యార్థి



ప్రజాపక్షం/బూర్గంపాడు: గురువారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థి బి ఆదిత్య ఆల్ ఇండియాలో 12678 ర్యాంక్ సాధించి అబ్బురపరిచారు. సారపాక స్థాయిని జాతీయ స్థాయిలో నిలిపి కార్పొరేట్ కాలేజ్‌లకు ధీటుగా సారపాకలో ఎవరూ సాధించని ర్యాంక్ సాధించారు. ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల ఛైర్మన్ బిఎన్ఆర్ ర్యాంక్ సాధించి బి ఆదిత్యకి స్వీట్స్ తినిపించి మెమొంటో, మెడల్‌ను అందించి అభినందించారు. అనంతరం బిఎన్ఆర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయిన సారపాక, భద్రాచలం వంటి ప్రాంతాల నుంచి ఎంసెట్, నీట్, మెయిన్స్‌లో ర్యాంక్‌లు సాధించడమే లక్ష్యంగా బ్రిలియంట్ విద్యా సంస్థల ముందుంటుందని, రాబోయే రోజుల్లో కూడా ఇలానే జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా ర్యాంక్‌లు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డను కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/కూసుమంచి :** కన్నతల్లి అంటే నాకు ఎంత ఇష్టమో ఖమ్మం జిల్లా ప్రజలు కూడా అంతే ఇష్టము..ఈ జిల్లాలో పుట్టిన రైతు బిడ్డను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపైనా ఉందని బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కూసుమంచి మండలం పాలేరు బీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన కూసుమంచి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. ప్రతి ఒక్క కార్యకర్త ఇంటికి తిరిగి ఓటర్లను కలిసి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, తన విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలను, బడుగు బలహీన వర్గాలకు వర్గాల వారిని తమ ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం నేర్పాలని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలను, ప్రాజెక్టులు, నిధులు,హక్కులను కాపాడాలంటే బిఆర్ఎస్ ఎంపీలను గెలిపించి పార్లమెంట్ కు పంపాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందని, ఈసారి అటువంటి పరిస్థితి లేకుండా అందరు సమైక్యంగా ముందుకు కదిలి తన విజయానికి కష్టపడాలని చెప్పారు. కార్యకర్తల పైన కేసులు పెడితే ఖబర్దార్ అన్నారు. ఎన్ని కష్టాలైనా కార్యకర్తలకు అండగా ఉండి కాపాడుకుంటాం. భయపడాల్సిన పని లేదని స్పష్టం చేశారు. నియోజవర్గంలో సాగునీరు అందక ఎండిపోయిన పంటలను పరిశీలించి, రైతుకు భరోసా కల్పించామన్నారు. రైతు, పేదల వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పోటీ చేయడానికి స్థానిక నాయకులే కరువయ్యారని అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్నా హైదరాబాద్ లో కూర్చున్న వ్యక్తి ని గడి నుంచి ఖమ్మం తీసుకువచ్చి పోటీ చేయిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు అండగా ఉంటూ రాజకీయాలు చేస్తున్న రైతు బిడ్డ నామా నాగేశ్వరరావు కావాలో, గడి దొర కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. 996లోనే తన తండ్రి పేరుతో ట్రస్ట్ పెట్టి ప్రజల దాహార్తిని తీర్చారని చెప్పారు. తెలంగాణ బిల్లు పార్లమెంటులో పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన నాయకుడు నామ అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో పాలుపంచుకున్నారని చెప్పారు. నిధులు, ప్రాజెక్టులు ఇతర సమస్యలపై పార్లమెంట్ సాక్షిగా ఎన్నోసార్లు తన గళాన్ని న్ని వినిపించారని తెలిపారు. తెలంగాణ హక్కులు కాపాడాలంటే నామ లాంటి నాయకుడు పార్లమెంటులో ఉండాలని చెప్పారు.అత్యధిక హాజరు శాతం ఉన్న ఎంపీగా నామ గుర్తింపు పొందటం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని అన్నారు. గత 30 ఏళ్లుగా మీలో ఒకడిగా ఉంటూ మీతో కలిసి ఉండే నామ కావాలా ఎక్కడో ఉన్న తెచ్చుకున్న గడియ దొర కావాలో తేల్చుకోవాలని చెప్పారు. రైతు బిడ్డ కావాలో గడియ దొరకావాలో పల్లె ప్రజలు నిర్ణయించుకొని నామాకు ఓటేయాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, నామా నాగేశ్వరరావు తెలంగాణ బాహుబలిని అన్నారు. నామ లాంటి నాయకుడు పార్లమెంట్ లోనే ఉండాలని తెలిపారు. రైతు బిడ్డ కావడం వల్లనే రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై కొట్లాడి వాటిని వెనక్కు తీసుకునేలా చేశారని గుర్తు చేశారు. నామ రెండు లక్షల మెజారిటీతో గెలవ బోతున్నారని అన్నారు. కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సీరియస్ గా పని చేయకపోవడం, మరికొన్ని కారణాల వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందని తెలిపారు. ఈ సారి అలా కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త సీరియస్ గా దృష్టి పెట్టి ఇంటింటికి తిరిగి నామ విజయానికి కృషి చేయాలని కోరారు. నామా ను గెలిపిస్తేనే మరింత బలంగా ఉండ గలుగుతాం అని తెలిపారు. ఇప్పుడు ఏర్పడిన దోషం పోవాలంటే నామను గెలిపించడం ద్వారానే అది సాధ్యం అవుతుందని అన్నారు. ఏ ఊరు కా ఊరు ఖచ్చితంగా ఇంటికి వెళ్లి పని చేసి, జరిగిన నష్టం పూడ్చాలని పేర్కొన్నారు. వేముల వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపిపి బాణోత్ శ్రీనివాస్ నాయక్, బెల్లం వేణుగోపాల్, మండల పార్టీ కార్యదర్శి ఆసీఫ్ పాషా, రామిరెడ్డి, చంద్రారెడ్డి, చాట్ల పరుశురాం, మల్లిడి వెంకన్న, రామచంద్రనాయక్, ఉన్నం బ్రహ్మయ్య, కాసాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి ఖమ్మం పార్లమెంట్‌కు నామినేషన్ వేసే సందర్భంగా గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు భారీగా తరలి వెళ్లారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసి పని చేసి అధిక మెజార్టీ వచ్చేలా కష్టపడి పని చేయాలన్నారు. జిల్లా మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, కొదుమూరు దయాకర్‌రావు, సారేపల్లి శేఖర్, గోవింద్‌రెడ్డి, అంతటి రామకృష్ణ, మనోహర్, రామ్‌దాస్ తదితరులు ఉన్నారు.

# అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక





**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** బుధవారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మిరియాల రాజిరెడ్డి, రాష్ట ప్రధాన కార్యదర్శిగా కాపు కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కార్మిక సమస్యలపై అనేక తీర్మానాలు ఆమోదించడం జరిగింది. గడిచిన 21 సంవత్సరాల నుండి కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తూ అనేక హక్కులను సాధించడం జరిగింది. ఇక ముందు కూడా సింగరేణి కార్మికుల ప్రతి సమస్యపై స్పందిస్తూ కార్మికునికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకుంటామని చెప్పడం జరిగింది. మళ్లీ వచ్చే ఎన్నికల వరకు కార్మికుల మన్ననలు పొంది గుర్తింపు యూనియన్‌గా అవతరించే విధంగా పనిచేస్తామని చెప్పడం జరిగింది. ఈ సమావేశానికి సింగరేణిలోని 11 ఏరియాలకు చెందిన టిబిజికెఎస్ కార్యకర్తలు, కార్మికులు హాజరయ్యారు.

# ఆకస్మికంగా ఉపాధి హామీ పనుల తనిఖీ

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిండిప్రోలు, దమ్మాయిగూడెం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాది హామీ పనికి వచ్చే వారికి రోజువారి కూలీ 300 రూ.వరకు వచ్చేవిదంగా కొలతలు ప్రకారం పనిచేసుకోవాలని సూచించారు. చెరువులలో పూడిక తీసిన నల్లరేగడి మట్టిని రైతులు వారి పంట పొలాలకు ట్రాక్టర్ల ద్వారా తోలుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు మంచినీళ్లు, టెంటు , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రధమ చికిత్స బాక్సులు పరిశీలించారు. అనంతరం డి.ఆర్.డి.ఓ కూలీలకు ఓటు హక్కు వినియోగం మరియు నైతిక ఓటింగ్ పై అవగాహన కల్పించారు. దమ్మాయిగూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీ లను పరిశీలించారు. గ్రామాలలో వ్యవసాయ కూలీలు ఉపాధిహామీ పనిని ఉపయోగించుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో యంపిఓ రాజేశ్వరి, ఏపిఓ నరసింహారావు, ఏపియం అలివేలు మంగ, ఇసి అరుందతి, టిఏలు మనోహర్ రావు, మోహన్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సలేహ బేగం, ఉపాధి హామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ లో బీఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలు కావాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ వాపు చూసుకుని బలుపు అనుకుంటుందని అన్నారు. అహంకారంతో ప్రజాప్రతినిధులు నాయకులను జైలు కు పంపిస్తుందని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోనలేక అక్రమ కేసులు బనాయిస్తుందని అన్నారు. బీఆర్ఎస్ కు జిల్లా లో ఓటు తో బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ తరుపున విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ లో బీజేపీ , బీఆర్ఎస్ లకు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.

# ప్రజలకు భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్

## ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం కాలనీలోని పరిసర ప్రాంతాలలో సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీస్ సిబ్బంది తో కలిసి గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పార్లమెంటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. సెంట్రల్ పోలీస్ ఫోర్స్ స్థానిక పోలీస్ సిబ్బంది తో కలిసి కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రలోభాలకు గురికాకుండా నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్రమ మద్యం, నగదు, కానుకల రవాణాకు చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా తగు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోల్ట్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐలు భానుప్రకాష్, ఉదయ్‌కుమార్, బాలకృష్ణ , రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన నారాయణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఖమ్మంలోని నారాయణ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని కళాశాల కోర్ డీన్ వెంకటరెడ్డి, డీన్ పాటి మాధవరావు తెలిపారు. కళాశాల స్థాపించిన రెండవ బ్యాచ్‌లోనే విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. బి. రిత్విక్ 169, టి. ఆకాష్ 1215, బి. శరణ్య 2360, జి. వికాస్ 3247, పి. అనిష్ 3273, ఎం. రిషిత 3726, కె. జశ్వంత్ 4102, బి. నివేదిక 4702, ఎన్. తన్మయ్ 5852, ఎన్. సంజన 7265 వంటి ఆలిండియా ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కోర్ డీన్ వెంకటరెడ్డి, డీన్ పాటి మాధవరావు, ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# రాహుల్‌ను ప్రధానిని చేద్దాం



ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంటు సీటు విషయంలో అందరిని చర్చించే నిర్ణయం తీసుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముందే నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఉండడం వల్ల రాలేకపోయారని ఆయన తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రజలు మరోసారి విజ్ఞతతో ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నామనేషన్

**-జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పాటునిద్దాం**
**-మంత్రులు పొంగులేటి, తుమ్మల**
**-బిఆర్ఎస్, బిజెపి లను ఓడించేందుకే కాంగ్రెస్‌కు మద్దతు : కూనంనేని**

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమగ్రమైన జిల్లా అభివృద్ధికి పాటుపడేందుకు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి కానుకగా ఇవ్వాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశంలో మత రాజకీయాలు చేస్తున్నారని దీనిపై ఈసి కూడా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి మోడీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పదేళ్ల తెలంగాణ దరిద్రం వదిలిందని ఇప్పుడు దేశానికి పట్టిన బిజెపి దరిద్రాన్ని కూడా వదిలిద్దామన్నారు. కమ్యూనిస్టుల గురించి హరీష్‌రావు ఏదో మాట్లాడుతున్నారని బిఆర్ఎస్, బిజెపిలను ఓడించడానికే కాంగ్రెస్‌కు మద్దతునిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు ప్రసంగించగా కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మోడీ బాటే ముద్దు

**-మోసగాళ్ల మాట వినవద్దు**
**-ఖమ్మం అభివృద్ధిని మరిచిన గత పాలకులు**
**-బిజెపి అభ్యర్థి వినోదరావు - కారేపల్లిలో ఘన స్వాగతం**



ప్రజాపక్షం/ ఖమ్మం / కారేపల్లి : ఎన్నికల వేళ మోసపూరిత మాటలతో అనేక మంది వస్తుంటారని వారిని నమ్మి మోసపోవద్దని మోడీదే నిఖార్సయిన గ్యారెంటీ అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోదరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సింగరేణి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, బిజెపి కార్యకర్తలు ఆయనకు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో వినోదరావు మాట్లాడుతూ అభయ హస్తం గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. గ్యారెంటీ అంటే కేవలం మోడీ ఇచ్చే గ్యారెంటీ మాత్రమే సక్రమంగా అమలవుతుందన్నారు. దేశాన్ని సురక్షింగా ఉంచగలిగే శక్తి బిజెపికి మాత్రమే ఉందని ఆయన తెలిపారు. దేశం సురక్షితంగా ఉంటే పౌరులు సురక్షితంగా ఉంటారని పదేళ్లలో మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్ర రాజ్యాల సరసన చేరిందన్నారు. 400 సీట్లను బిజెపి గెలుచుకోబోతుందని అందులో ఖమ్మం స్థానం కూడా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కారేపల్లి మండలంలో రైల్వే జంక్షన్ సహా సమస్యలు నాకు తెలుసని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. కొమురం బీం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆ తర్వాత సెంటర్‌లో అన్ని దుకాణాలకు తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూక్యా శ్యాంరాథోడ్, ఎన్. కోటేశ్వరరావు, రాంప్రసాద్, అరుణ, బిక్షపతి, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**-విధి నిర్వహణలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించాలి**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : చట్టాలను అమలు చేయడం, శాంతి సామరస్యాన్ని కాపాడటం, నేర కార్యకలాపాలు కట్టడి చేయడం వంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సిన ట్రైనీ కానిస్టేబుళ్లు చట్టాలు, నిబంధనలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుతమైన విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో రెండు నెలల శిక్షణ పూర్తి చేసుకుని విజయవంతంగా ముందుకెళ్తున్న సివిల్ స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలు, బందోబస్తులో విధి విధానాలు, శిక్షణ అంశాలపై గురువారం పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇంట్రాక్షన్ మీట్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొని మాట్లాడుతూ పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడం అనేది ప్రజల నుంచి అందే సహకారంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇప్పటికే మూడు నెలల శిక్షణలో ఇండోర్, అవుట్ డోర్ శిక్షణ మంచి తర్ఫీదు పొందుతున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైనీ కానిస్టేబుళ్ల యొక్క విధులు, విధి విధానాలపై అవగాహన ఉండాలన్నారు. ప్రధానంగా ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పరచుకుని ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. విధుల పట్ల అంకితభావం, నిబద్ధతతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని తెలిపారు. పోలీస్ శాఖలో చేరి శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లు లోక్‌సభ ఎన్నికల్లో బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న విధంగా మన లక్ష్యాలను నేర వేర్చుకోవడానికి ప్రజల భాగస్వామ్యం, సమాజంతో చక్కని సంబంధాలు, మానవ హక్కుల పట్ల గౌరవం, సాటి ఉద్యోగులతో సమన్వయం, సహాయ సహకారాలు ఎంతో అవసరమని గుర్తించాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, చెక్ పోస్టులు, మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు పోలింగ్ రోజు ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి గణేష్, ఏఆర్ అడిషనల్ డిసిపి విజయబాబు, ఏఆర్ ఏసిపి నర్సయ్య, ఆర్ఐలు పాల్గొన్నారు.

## రూ.8.27 కోట్లకు ఐపి దాఖలు

ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ : మధిరకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి తాళ్లపల్లి సాయి రోహిత్, మమత దంపతులు రూ. 8.27 కోట్లకు ఖమ్మం కోర్టులో ఐపి దాఖలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి నష్టపోయామని తెలుపుతూ 17 మంది రుణ దాతలను ప్రతివాదులుగా చూపిస్తూ ఐపి దాఖలు చేశారు.

**రెండు కోట్లకు మరో ఐపి...**

ఖమ్మం పట్టణం పాకబండ బజార్‌కు చెందిన క్షత్రియ రవీంద్రనాథ్ సింగ్ రూ.21810000 లకు దివాళా పిటిషన్ వేశారు. రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేసేవాడినని వ్యాపారంలో పెట్టుబడుల కోసం బంధువులు, స్నేహితుల వద్ద అధిక వడ్డీలకు అప్పు తీసుకుని నష్టపోయానని రుణ దాతల నుంచి ఒత్తిడి ఎక్కువ కావడంతో ఐపి దాఖలు చేసినట్లు రవీంద్రనాథ్ సింగ్ తెలిపారు. 32 మందిని ప్రతివాదులుగా చూపిస్తూ న్యాయవాది కిషోర్‌కుమార్ ద్వారా ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో సెల్ టవర్ దగ్ధం

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అయితే అది షార్ట్ సర్క్యూట్ అంటూ పలువురు ప్రచారం చేస్తున్నారు. కానీ రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సెల్ టవర్ మంటలు చెలరేగడం పలు అనుమానాలకు దారితీస్తుంది అంటూ పలువురు రాజకీయ నాయకులు గుసగుసలాడుతున్నారు. ప్రమాదవశాత్తునే షాట్ సర్క్యూట్ జరిగిందా, లేదంటే ఎవరైనా పక్క ప్లాన్ తో ప్లాన్ చేసి షార్ట్ సర్క్యూట్ జరిగేలా చేశారా అనేది పోలీసు ఎంక్వయిరీలో బయటపడవలసి ఉందంటూ పలువురు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాపక్షం/కరకగూడెం: మండలంలోని భట్టుపల్లి, కరకగూడెం, అనంతారం గ్రామాల్లోని ఎరువుల షాప్‌లను గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తనిఖీ చేశారు. మోతే గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు జరపాలని కొనుగోలు కేంద్ర ఇన్చార్జి లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల వ్యవసాయ అధికారి ఛటర్జీ, పినపాక మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మణుగూరు మండల వ్యవసాయ అధికారి రామ శివరావు, జిల్లా కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారి సాయి నారాయణ, ఏఈఓ లు అనిల్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## పుష్పాల రామారావుకు నివాళి



ప్రజాపక్షం/కారేపల్లి: కారేపల్లిలో ఎస్సైగా పని చేసిన పుష్పాల రామారావు అమ్మ పార్థీదదేహానికి సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, జిల్లా నాయకులు భీముడు నాయక్, వినోద్‌నాయక్, మేదరి టోని పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు



ప్రజాపక్షం/వైరా: జాతీయస్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు నిర్వహించిన జేఈఈ మెయిన్స్ రెండో దశ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులను న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు సాధజంచారు. ఈస ందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. జేఈఈ మెయిన్స్‌లో ఎం.శ్రీకృష్ణ ప్రజూన్–301, ఎం.నమిత–881, వి.సాయి ధనుష్–1172, ఆకాంక్ష–1292,దీక్షిత–1333, కె.సుదర్శన్ హితారర్ద–3387, టి.హేమంత్–3994, బి.యుగంధర్–11271, కె.స్వాత్య–12288, ఎం.హేమంత్‌సాయి కృష్ణ–15080, కె.తేజస్విని–15982, టి.పూజాయామిని–18504, ఎస్.భావన–18563, బి.వెంకటకృష్ణ–44642, కె.శ్రీలక్ష్మి–47289, పి.జ్ఞానప్రద్యుమ్న–49545 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.భూమేస్‌రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 14లక్షల పైగా వ్రాసిన జెఈఈ మెయిన్స్‌లో 2.5లక్షల మంది అర్హత సాధించగా మొదటి బ్యాచ్‌లోనే 16మంది ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం వైరా ప్రాంతానికే గర్వకారణం అని అన్నారు. న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 6వ తరగతి నుండి ఐఐటి ఫౌండేషన్‌ను తీసుకొని క్రమశిక్షణగా పట్టుదలగా కష్టాన్ని ఇష్టంతో అదిగమించి జెఈఈ మెయిన్స్‌లో మంచి ర్యాంకులు సాధించి అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకొచ్చారని మాట్లాడారు. న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల అత్యున్నతమైన ప్రమాణాలతో కూడిన విద్యనుఅందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో న్యూలిటిల్ ఫ్లవర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.